[www.appgv.org](http://www.appgv.org)

**appgv.email@gmail.com**



# ప్రార్థన

సమస్తాన్ని తనలో కలిగి ఉండి
సమస్తమూ నిండిఉన్న
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని
నా యజమానిగా స్వీకరిస్తున్నాను.
సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా
నా పై కృపను వర్షిస్తున్నారని విశ్వసిస్తున్నాను.
నా సమస్తానికి ప్రభువు అయిన
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి
నా కృతజ్ఞతలు

## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకొనే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?
భగవంతుడు అంటే ఏమిటి?
భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?
భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?
సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి, ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ...

-గిరిధర్ వాణి ఆనందనందనం

గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త : ముద్రించువారు

**శ్రీ బి. గిరిధర్‌సింగ్**

గిరిధర్‌వాణి సత్యవర్ష

9-62-77, డైన్ స్ట్రీట్,

ఇస్లాంపేట, విజయవాడ-1

ఫోన్ : 0866-3294745



Copy Rights Reserved



ఈ సంచిక ప్రాప్తిస్థానము

వెల : రూ. 25/-

పోస్టేజ్ అదనం

**శ్రీ బి. గిరిధర్ సింగ్,**

గిరిధర్‌వాణి సత్యవర్ష 9-62-77,

ఇస్లాంపేట, విజయవాడ-520 001, :0866-3294745, 6545745

గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్ :08645-273373

website : www. giridharvani.org

email : giridharvani @ g mail.com


## పుస్తక పరిచయము:

## Introduction of the book :

ప్రతి జీవి సదా భగవంతుడిని మాత్రమే ఆస్వాదించాలనే స్వధర్మాన్ని ఆయుధంగా కలిగియుండాలని గిరిధర్‌వాణి ప్రబోధించింది. ఆ స్వధర్మాచరణ వల్ల జీవి అనేక విజయాలను చవిచూస్తోంది. వాటిలో తొలిగెలుపు సుఖం (Comfort) అని దానిని నిలుపుకునే పద్ధతి "ఒప్పుదల" అని వివరించింది గిరిధర్‌వాణి. 2008 దసరా ఉత్సవాల సందర్భముగా వెలువరించిన ఈ సుఖ సంభాషణం ఈ పుస్తకంలో పొందుపరచబడినది.

**గిరిధర్‌వాణి ఆనందనందనం**

# COMFORT
# FIRST VICTORY

ప్రతి జీవిలోనూ దివ్యత్వము వున్న కారణం చేత "ప్రతి జీవి భగవంతుడే" అని గిరిధర్‌వాణి పదే పదే తెలియచేస్తోంది. ప్రతి జీవికి "స్వధర్మము" అనే ఆయుధాన్ని ధరింప చేసింది గిరిధర్‌వాణి. నిరంతరమూ భగవంతుడిని ఆస్వాదించటము అనే స్వధర్మాన్ని పాటించాలని ప్రబోధిస్తోంది గిరిధర్‌వాణి.

స్వధర్మాచరణ చేస్తున్న ప్రతి జీవికి కూడా అనేక లాభాలు కలుగుతున్నాయి. స్వధర్మమనే ఆయుధాన్ని ఉపయోగిస్తున్న ప్రతి వారికీ అనేక విజయాలు వరిస్తున్నాయి. ఆ విజయ పరంపరలో మొదటిది **సుఖము (Comfort)**

"సుఖము" అన్న అనుభూతి ఏదో ఒక సందర్భములో ఎంతో కొంతసేపైనా అందరమూ అనుభవించినట్లుగానే తోస్తుంది. అయితే **నిజ సుఖము, నిత్య నిరంతర సుఖము, నిరతిశయ సుఖము మాత్రము స్వధర్మ నిష్ఠాపరులకే సొంతమవుతోంది.** Comfort అనే మాట యొక్క నిజ అర్థము ఏంటో దానిని ఎలా గుర్తించి నిలుపుకోవాలో తెలుసుకుందాం. ఎడతెగని సుఖానుభూతిలో ఓలలాడుదాం. మన విజయాన్ని, దాని విశిష్టతను మనమే గుర్తించి ఉత్సవాన్ని జరుపుకోవాలి (Celebrate చేసుకోవాలి) విజయఫలాన్ని తేలికగా తీసుకుని గమనించకపోతే చేజారినా జారొచ్చు.

So let us start the Celebrations.

**సుఖము (Comfort) :**

**మన యజమాని మనకు చేస్తున్న మేలుకు మనము కానీ మనదైన సొంత ప్రపంచం కానీ అడ్డుపడకపోవటమే మన సుఖము (Comfort)**

స్వధర్మాచరణ వలన మనము కానీ మన సమస్తమూ కానీ యజమానికి అడ్డుపడటంలేదు. ఎలా అడ్డుపడకుండా వుంటున్నామో, స్వధర్మాచరణ పూర్వం ఎలా అడ్డుపడే వాళ్లమో ఒక సారి గుర్తుచేసుకుందాం! ప్రతి విషయాన్ని స్వధర్మాచరణకు



మునుపు ఎలా వుండేది, స్వధర్మాచరణ చేస్తున్నప్పుడు ఎలా వుంటోంది అన్న రెండు కోణాలలో పరిశీలిద్దాం.

**1. ఇంద్రియాలు - వాటి విషయాలు :-**

స్వధర్మాచరణకు పూర్వం :

ఇంద్రియాలు జీవిని లొంగదీసుకునేవి. ఇంద్రియ విషయాలే జీవికి మార్గాలుగా వుండేవి. అందుకనే ఆధ్యాత్మిక చింతన వున్న ప్రతి జీవి ఇంద్రియాలను నియంత్రించటానికే ప్రయత్నం చేసేవారు. ఇంద్రియ విషయాలకు లొంగకుండా వుండేందుకు ఇంద్రియాలను కఠినంగా శిక్షించేవారు. కనీస అవసరాలను కూడా భోగాలుగా ఆధ్యాత్మిక ప్రగతికి ఆటంకాలుగా భావించి పరిత్యజించేవారు. ఆ కఠిన సాధనను ఎదుర్కోలేక అంతరేంద్రియాలు ఎదురు తిరిగితే వాటిని నియంత్రిచటానికి ప్రయత్నించేవారు. ఇంద్రియాలను జయించటమే జీవిత పరమార్థంగా వుండేది. అది సాధించేలోపే ఆయుష్కాలము అయిపోయేది. ఒక వేళ సకాలంలోనే ఇంద్రియాలను జయించినా ముందుకు సాగేవారు కాదు. ఎందుకంటే ఇంద్రియాలను జయించటమే ultimate goal అన్నట్లుగా మారిపోతుంది ఆపాటికే. ఇంద్రియాలను నియంత్రించే విధానంలో, కొంత సమయం ఇంద్రియాలది పైచేయిగా కొంత సమయం జీవిది పైచేయిగా వుంటూ సంఘర్షణ జరగటంతో జీవికి సుఖము లేకుండా పోయేది. ఈ సంఘర్షణలో విసుగుచెంది ఆధ్యాత్మిక చింతననే వదిలేసేవారు కొందరు. ఈ సంఘర్షణలో నలిగే జీవిని చూస్తున్న పక్కవారికి ఆధ్యాత్మికం అంటే హడలుపుట్టి భగవంతుడు లేడు అని నిర్ణయానికి వచ్చేసేవారు.

కానీ స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

ఇంద్రియాలకు దిశా నిర్దేశం చేసాము. అఖండ పరిపూర్ణ పరబ్రహ్మాను యజమానిగా స్వీకరించి, ఇంద్రియాలను వారికి శరణాగతి చేసాము. ఇప్పుడు ఇంద్రియాలు ఎదురవుతున్న భగవంతుని ఆస్వాదిస్తున్నాయి. ఇంద్రియాలు కూడా భగవంతుని

అంతటా దర్శిస్తూ, గ్రహిస్తూ, కీర్తిస్తూ, స్పర్శిస్తూ ఆస్వాదిస్తున్నాయి. విషయాన్ని కాక ఆ విషయానికీ, తనకూ కూడా యజమాని అయిన భగవంతుడిని ఆస్వాదిస్తున్నాయి. మనము ఆ ఆస్వాదనలో ఓలలాడుతున్నాము. మనకి ఇంద్రియాలు కూడా భగవత్ ఆస్వాదనకు వాహకాలుగా మారటంతో మనకీ ఇంద్రియాలకూ మధ్యవున్న సంఘర్షణ పోయింది. చికాకు పోయింది. ప్రశాంతత వచ్చింది. దాంతో మనకి Comfort వచ్చింది. ధైర్యంగా దేనినైనా చూడగల్గుతున్నాము, వినగల్గుతున్నాము, ఎదుర్కోగల్గుతున్నాము. ఎందుకంటే మనం ఎక్కడైనా ఎప్పుడైనా ఆస్వాదిస్తోంది మన యజమానినే కదా.

ఇలా ఇంద్రియాల విషయంలో Comfort ని పొందాం!

## 2. మనసు :

స్వధర్మాచరణకి పూర్వం :-

మనసు వేగంగా పయనిస్తూ, ఈగలాగా అన్నింటా వాలుతూ, ప్రతీ విషయాన్ని గ్రహిస్తూ జీవికి నిశ్చలతని దూరం చేసేది. అందుకని మనసు Control చేసేవారు లేదా మననేదే లేకుండా హఠయోగం చేసేవారు. మనసును చంపే సాధనతోనే కాలం అయిపోయేది.

స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

మన మనసు ఎంత వేగం, ఎంత దూరం వెళ్ళినా అక్కడ వున్న భగవంతుడినే దర్శిస్తూ, ఆస్వాదిస్తోంది. ఆ ఆస్వాదనకు స్తిమితపడ్డ మనసు పరుగులు తీయటం మానేస్తోంది. నిశ్చలంగా వుంటోంది. మనం మనసు వెనుక పరుగు తీయకుండా స్వధర్మాచరణకు ప్రయత్నిస్తున్నాం! మనం మనసుని అంటటంలేదు. స్వధర్మాచరణకు ప్రయత్నిస్తూ విజయం పొందుతున్న మన వెనుకే మనసు మనసుపడి మరీ వస్తోంది. ఇంద్రియాలకు దిశా నిర్దేశం చేయడం వలన మనసు గురించి మనం ఆలోచించక భగవంతుడినే ధైర్యంగా ఆస్వాదించవచ్చు. మనసు మనని fallow అవుతూ ఆస్వాదనను గ్రహిస్తూ



నిశ్చలతను పొందుతోంది. ఇలా నిశ్చలమైన మనసు ద్వారా మనకు Comfort కలుగుతోంది.

## 3. బుద్ధి :-

స్వధర్మాచరణకు పూర్వం :-

బుద్ధి, మనసు ఇష్ట ప్రకారం జరిపే ప్రయాణంలోని విషయాలను గ్రహిస్తూ వుండేది. ఆ విషయాలు జీవి అభివృద్ధికి ఉపయోగపడేవో, నాశనానికి ఉపయోగపడేవో కూడా జీవి judge చేసుకోలేక పోయేది. బుద్ధిని Control చేసుకోవటానికి ప్రయత్నిస్తూ వుండేది. బుద్ధి వల్ల Create అయిన Confusion వల్ల గోతులలో పడుతూ, లేస్తూ వుండేది. నిశ్చలత లేని మనసు చేతిలో Camera అయిన బుద్ధి జీవిని సదా సందిగ్ధంలో పడవేసేది.

స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

మన మనసు నిశ్చలంగా, భగవత్ ఆస్వాదనలో వుంటోంది. నిశ్చలమైన మన మనసు చేతిలో Camera లాగా వున్న మన బుద్ధి కేవలం భగవత్ ఆస్వాదననే చేస్తోంది. ఆ ఆస్వాదనకు అలవాటు పడ్డ మన బుద్ధే మనకు filter లాగా వుండి రెండో విషయం మన చేత ఆస్వాదింపబడకుండా చూసుకుంటోంది. ఇలాంటి బుద్ధి వలన మనము భగవంతుని మాత్రమే **తేటతెల్లంగా** గుర్తించగల్గుతున్నాం. స్వధర్మాచరణ వలన బుద్ధి మనకు తేటతెల్లమైన భగవత్ దర్శనాన్ని, ఆస్వాదననీ కలిగిస్తూ మనకు Comfort ని ఇస్తోంది.

## 4. చిత్తం :-

స్వధర్మాచరణకు పూర్వం :-

చిత్తం ఎప్పుడూ భ్రమిస్తూ వుండి, ఏదో ఒక విషయాన్ని జీవికి గుర్తు చేస్తూ వుండేది. చిత్త భ్రమలో పడి జీవి నరకాన్ని రుచి చూసేది. ఆ నరకానికి భయపడిన జీవి చిత్తాన్ని నిరోధించటానికో, చిత్తం ద్వారా ఆనందం పొందటానికో ప్రయత్నం

చేస్తూవుండేది. జీవి తీవ్ర ప్రయత్నంలో నిమగ్నమై పోయేది.

స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

మన చిత్తం ఆస్వాదనలోనే వుండి, ఆస్వాదననే చేస్తోంది. ఒక వేళ చిత్తం ఆ ఆస్వాదనలో కానీ మరే విషయాలలో కానీ దేనిలోనైనా భ్రమించినా మనకు ఆ గుర్తు తెలియబడటంలేదు. చిత్త భ్రమ ప్రభావం మన మీద పడటం లేదు. అంటే ఒక గంట చిత్తం ఏదైనా ఆలోచన చేసినా ఆ ఆలోచన తర్వాత మనకు ఏ విషయమూ గుర్తుండటం లేదు. ఒక గంట mental talking జరిగితే, తర్వాత ఆ గంట ఏమి ఆలోచన జరిగింది అంటే మనకు తెలియదు. ఆ ఆలోచన ప్రకారం మనం పని చేయటానికి ప్రయత్నించటంలేదు. అంటే చిత్త భ్రమ మనకు గుర్తుండటంలేదు. దాని ప్రభావంలోనూ పడటంలేదు. తద్వారా స్వర్గాన్ని అనుభవిస్తున్నాం. చిత్త నిరోధమనే **తీవ్ర ప్రయత్నం నుండీ విడుదల పొందాము.** చిత్తం ఏమైనా కానీ మనం మన స్వధర్మాచరణలో వుండబట్టే ఇది సాధ్యమైంది. ఇలా కొన్నాళ్ళు జరిగాక చిత్తం తనని పట్టించుకునే నాధుడు లేక శూన్యమై పోతుంది.

## 5. హృదయం :-

స్వధర్మాచరణకు పూర్వం :-

జీవి హృదయంలో భగవంతుని నిలుపుకుని ఆ భగవంతుని పట్ల భక్తి, తపస్సు, ప్రేమ లాంటి భావాలను ప్రకటిస్తూ వుండేది. వాటిలో ఏదో ఒక మార్గాన్ని ఎంచుకొని భగవంతుని పొందటానికి ప్రయత్నించేది. భక్తి చేస్తూ భగవంతుడిగా, తపస్సు చేస్తూ తాపసిగా, యోగం చేస్తూ యోగిగా, ధ్యానం చేస్తూ ధ్యానిగా, ప్రేమిస్తూ ప్రేమికుడిగా మారిపోతూ భగవంతుడిని వేరు చేసుకుంటూ వుండేది. భగవంతుని సుదూరంగా వున్న గమ్యంగా భావించి, ఆ గమ్యాన్ని చేరటానికి ఏదో ఒక మార్గాన్ని అనుసరించి ఆ మార్గానుసరణలో పడి భగవంతుని అనుసరించట ఆస్వాదించటం మరిచేది . జీవి మార్గాన్ని adopt చేసుకునేది కానీ భగవంతుని కాదు. దాంతో **జీవి మార్గానికి**



**ప్రతీకగా నిలిచేది కానీ భగవంతుడికి ప్రతీకగా (reflection) కాదు.** ఈ దశలో జీవికి భగవంతుడు సుదూర గమ్యంగా వుండి మార్గం ఎన్నుకోవాల్సివచ్చేది. మార్గంలోని బురద అంటేది.

స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

మనము భగవంతుని యజమానిగా స్వీకరించి, వారు మనతోనే సదా వున్నట్లు ఒప్పుకుంటున్నాం. భగవంతుని సుదూర గమ్యంగా కాక మనకి ఆసరాగా నడుస్తున్న మన యజమానిగా ఒప్పుదల పొందాం. మనపై వారి ప్రభావాన్ని ఒప్పుకుంటున్నాం. మనం భగవంతుడితోనే భగవంతుడి ఇష్టపూర్వకంగా పయనిస్తున్నాం అని ఒప్పుకుంటున్నాం. మనం పయనిస్తోంది మార్గం మీద కాదు భగవంతుని ఇష్టంలో పయనిస్తున్నాం. యజమాని మనకు చేస్తున్న మేలుని ఒప్పుకుంటున్నాం. యజమాని నిరాధారంగా మనపై ప్రేమని, కృపని, దయని వర్షిస్తున్నారని విశ్వసిస్తున్నాం. భగవంతుడికి మన భావాలను కాక, మనలో ప్రతిఫలిస్తున్న ఆయన ఇష్టాన్నే ఆయనకు సమర్పిస్తున్నాం.మనలో మన భావం కాక ఆయన ఇష్టం నిలుస్తోంది. దాంతో మనకు మార్గాలు, గమ్యాలు లేవు. ఏవైన గమ్యమంటారో ఆ గమ్యమే మనతో, మనలో నిలుస్తోంది. **మనకీ భగవంతుడికి మధ్య దూరం తగ్గిపోతూ తగ్గిపోతూ తగ్గిపోతూ వుంటోంది.** ఇలాంటి comfort హృదయం దగ్గర స్వధర్మాచరణ వల్ల వస్తోంది.

## 6. ఎరుక :-

స్వధర్మాచరణకు పూర్వం :-

జీవి ఎరుక త్రికాలాలను ఎరిగేది కొందరికి గతం పదే పదే గుర్తొస్తూ పూర్వాన్ని ఎరిగితే, కొందరి ఎరుక ప్రస్తుతాన్ని ప్రస్తావిస్తూ వుండేది. మరికొందరి ఎరుక భవిష్యత్తును ఎరిగేది. ఇలా త్రికాలాలలో ఏది ఎరిగినా దానిని మనం ఆపలేము కదా! పైపెచ్చు ఆ ఎరుక ఎలాంటి ఆధ్యాత్మికాభివృద్ధిని కలిగించదు కూడా ఇలాంటి

ఎరుక వల్ల జీవి స్థితి దొంగలు వాసనను పట్టే కుక్క స్థితిలా వుండేది. అంటే ఇక్కడికి భగవంతుడి వచ్చి వెళ్ళాడా? ఇది భగవంతుడి చర్యా అని ఎప్పుడూ అంతా అయిపోయిన తర్వాత వాసన పసిగట్టడంలానే వుండేది. తన ధనం తన ముందే మూడు కాలాలలో ఏదో ఒక కాలంలో కలిసి పోయేది. ఖజానా అందేది కాదు.

**జీవి చింతించేవారు**

స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

మనము ఎప్పుడూ ఏ కాలంలో ఇరుక్కోలేదు. గతాన్ని ఎప్పుడో యజమానికి దక్షిణగా సమర్పించాం. అందుకే కదా స్వధర్మాచరణకు పూర్వం విషయాలు గుర్తుచేసుకునేటప్పుడు జీవి అంటున్నాం. స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు మనం అనుకుంటున్నాం. సంభాషణలో కూడా ఎప్పుడూ గతంలో ఎలాంటి సంబంధాన్ని maintain చేయడంలేదు. మనము అలానే ఈ క్షణంలో అంటే present లో భగవంతుని ఇష్టాన్ని మనలో ప్రతిఫలింపచేస్తున్నాం. స్వధర్మాచరణ చేస్తున్నాం. Future ఎలాగో యజమాని మన ప్రభువే ఇలా త్రికాలలోనూ బంధింప పడకుండా ఎప్పుడూ భగవంతుని పనినే మనలో జరుగనిస్తూ వుంటున్నాం. గతానుభవాన్ని దృష్టిలో పెట్టుకుంటూ future కోసం present లో plan వేయకుండా spontaneous గా behave చేస్తూ త్రికాలాలను అనుభవింపక భగవంతుడినే ఆస్వాదిస్తున్నాం. భూత భవిష్యత్ వర్తమానాల గురించీ ఏ చింతా లేని నిశ్చింతను పొందాం. నిశ్చింతులమైన మనకు ఖజానా అందటం start అయింది.

## 7. అహం :-

స్వధర్మాచరణకు పూర్వం :-

జీవి అయితే అహంకారంలో నిలిచేది లేదా అహాన్ని కూడా నియంత్రించేది. అంటే మహిమలు, సిద్ధులు, స్థితిగతులు లాంటి అహంకార పూరిత చేష్టలలో వుండేది



లేదంటే పూర్తిగా బానిసలాగా అన్నీ త్యజించి వట్టిపోయిన ఆవులా వుండేది. దానితో భగవత్ తత్వం adoption అయ్యేది కాదు. "నేను" అన్నది వుంటేనేగా దానికి నిజతత్వం adopt అయ్యేది, సత్యంగా మారేది? అది జరిగేది కాదు.

స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

మనము మన package కి లొంగక, మన package ని మనతో (divinity తో) సహా యజమానికి శరణాగతి చేసి, మనం మనలానే వుంటూ (యోగిగానో, ధ్యానిగానో, ప్రేమికుడి గానో మారక) స్వధర్మాచరణ చేస్తున్నాం. అలా స్వధర్మా నిష్టాపరులైన మనకు భగవంతుడు adopt అవుతున్నాడు. సత్యము, నిజ తత్వము మనకు జీర్ణించుకుపోతున్నాయి. మనం ఏది నిజమైవుందో ఆ నిజ భగవత్ రూపాన్ని అనగా స్వస్వరూపాన్ని పొందుతున్నాం. స్వధర్మాచరణ వలన మన అహమే స్వస్వరూపాన్ని పొంది సుఖిస్తున్నది. నిరంతర సుఖం పొందుతున్నాం.

## 8. స్పృహ :-

స్వధర్మాచరణకు పూర్వం :-

జీవికి స్పృహ చైతన్య దశలో వుండేది కాదు. స్పృహకి జీవికి connection వుండేది కాదు. స్పృహ భాష మనసుకి – బుద్ధికి decode అయ్యేది కాదు. దాంతో స్పృహ దగ్గర ఏదైనా **సత్యం adopt అయినా అది జీవికి application లోకి వచ్చేది కాదు.** అంటే తెలియబడ్డ సత్యం అనుసరించే ఆస్కారం వుండేది కాదు. జీవికి

స్వధర్మాచరణ జరుగుతున్నప్పుడు :-

మనకి adopt అవుతున్న స్వస్వరూపానికి మన స్పృహ సాక్షిగా వుంటుంది. అంటే స్పృహ సొంత అన్వేషణను కట్టి పెట్టి మన link లోకి వచ్చి మన adoption కి సాక్షిగా వుంటోంది. సంధర్భానుసారంగా మనకు మన నిజాన్ని గుర్తు చేస్తోంది. ఆ నిజం మనకి application లోకి వస్తున్నప్పుడు ఆ application కి కూడా సాక్షిగా వుంటోంది. స్పృహ అంటే కింద స్థాయి నుంచీ పై స్థాయి దాకా మన package లో

అయితే ఈ ఒప్పుదల మనకు పూర్తి భాగ్యాన్ని ఇప్పించలేదు. మన భావాన్ని, మన చేతను, మన ఇష్టాన్నే మనతో ఆనందింపచేస్తోంది ఈ రెండోరకం ఒప్పుదల ఇంకో మాటల్లో చెప్పాలంటే మన కర్మనే మనచే అనుభవింప చేస్తుంది. ఈ రెండోరకం ఒప్పుదల ఇంత చేసినా మన కర్మనే మనం అనుభవిస్తే సుఖం సదా ఉంటుందా? కాబట్టి మనం ఒప్పుదలని అర్థం చేసుకొని పూర్తి స్థాయిలో ఒప్పుదల (మొదటి రకం) కలిగి వుంటే కర్మను కాక నిజ భగవంతుడిని నిరంతరం, నిరతిశయంగా ఆనందిస్తాం. కాబట్టి "ఒప్పుదల" అనే ఉపాయాన్ని ఒప్పుకొని adopt చేసుకుందాం. తద్వారా మనలో ఉన్న అనుమానాలను దూరం చేసుకుందాం! ఒప్పుదల వల్ల స్వధర్మాచరణ నిరంతరం జరిగి విజయాలు వరిస్తాయి మనలను.

**స్వధర్మాచరణ వలన మనకు :-**

1. ఇంద్రియాల వద్ద చిరాకు పోయి **ప్రశాంతత** అనే సుఖము
2. మనసు వద్ద అలజడి పోయి **నిశ్చలత** అనే సుఖము
3. బుద్ధి వద్ద సందిగ్ధం పోయి **తేటతెల్లం** అనే సుఖము
4. చిత్తం వద్ద నరకం పోయి **స్వర్గ సుఖము** ప్రయత్నం నుండీ విడుదలైన సుఖము
5. హృదయం వద్ద, భగవంతుడితో గల దూరాన్ని తొలగించుకుని పొందుతున్న **చేరిక సుఖము**
6. ఎరుక వద్ద భూత భవిష్యత్ వర్తమానాల గురించి **నిశ్చింత సుఖము**
7. అహం వద్ద స్వస్వరూప సుఖం, **నిరంతర సుఖం**
8. స్పృహ వద్ద **సాక్షిగా నిరతిశయ సుఖం** ఇంకా ఇంకా ఒప్పుదలలో నిలబడ గల్గితే **సాక్ష్యాతీత సుఖం** పొందుతున్నాం మనము.

ప్రశాంతత ప్రదాతా జై !
నిశ్చలత ప్రదాతా జై !



తేటతెల్ల ప్రదాతా జై !
స్వర్గ సుఖ ప్రదాతా జై !
అత్యంత సమీప స్థితి ప్రదాతా జై !
నిశ్చింత ప్రదాతా జై !
స్వస్వరూప ప్రదాతా జై !
నిరంతర సుఖ ప్రదాతా జై !
నిరతిశయ సుఖ ప్రదాతా జై !

మనకు లభించిన ఈ ప్రశాంతత, నిశ్చలత, తేటతెల్లం, స్వర్గ సుఖం, సామీప్యం, నిశ్చింత, స్వస్వరూపం, నిత్య నిరంతర సుఖం లను కూడా మన యజమాని గానే గుర్తించి, ఒప్పుకుందాం.

ప్రశాంతుడా జై !
నిశ్చలుడా జై !
తేటతెల్లమా జై !
స్వర్గ సుఖభోగీ జై !
అత్యంత సమీప సుధామ్బుధీ జై !
నిశ్చింతుడా జై !
స్వస్వరూపుడా జై !
నిత్యనిరంతర సుఖుడా జై !

ఈ సుఖాన్ని కూడా యజమాని పాద పద్మాలకే సమర్పించుకుందాం! ఇంతటి comfort ని ప్రసాదించిన మన యజమాని గిరిధర్ వాణీకి సుఖ భరిత, ఒప్పుదల పూర్వక నమస్కారాలు, కృతజ్ఞతలు.

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ జై !
సాక్ష్యాతీత పరబ్రహ్మ జై !

....గిరిధర్ వాణి.